ఇన్నేళ్ళ తర్వాత, అదీ పదహేనేళ్ళ తర్వాత మా ఊరు వెళ్ళవల్సి వస్తుందని నేననుకోలేదు. పుట్టి పెరిగిన ఊరు వెళ్ళి అక్కడో నాల్గురోజులు వుండడం అదో అనుభవం ... మనకన్నా పెద్దవాళ్ళు మనల్ని తేరిపారచూసి 'ఎలా వున్నావ్', 'పిల్లలెంతమంది', 'తల నెరసిపోయిందే' అంటూ పలకరించి భయపెడితే, కళ్ళ ముందు పుట్టిపెరిగిన గడుగ్గాయిలు అంందాలుగా ఎదిగి మనల్ని ఖాతరు చేయకుండా తిరుగుతూవుంటే కొద్దిగా ఈర్ష్య, కించిత్ బాధ, వీసమెత్తు ఆనందం కల్గుతాయి.

నన్ను చూసి "మీరెవరు" అంటూ ఒకరికి పదిమంది వందసార్లు అడిగారు! నేనెవర్నని చెప్పను! పాతిక సంవత్సరాలు ఆ ఊరు నాది...ఆ ఊళ్ళో గాలీ నీరూ నావి! అలాంటిది బ్రతుకుతెరువు ఆ ఊరు నుంచి నన్ను తరిమికొట్టింది.... జీవితం బరువయిన మూటయితే, దాన్ని భుజాన వేసుకుని ఊరు వదలిపెట్టిన వాళ్ళల్లో నేను ఒకణ్ణి!!

మా నాన్నగారుచేసిన ఉద్యోగపుచిహ్నాలు, నేను తిరిగిన రోడ్లు, చదువు మొదలు పెట్టిన ఎలిమెంటరీ స్కూలు, ఆపైన హైస్కూలు, పొడవైన బజారు శివాలయం, దానికి ఎదురుగా చెరువు, చెరువు గట్టున సిమ్మెంట్ బెంచీలు, అటు పార్కు.. ఊరు చివర్న క్లబ్, మేం అద్దెకున్న యిళ్ళు, వాటి యింటి యజమానులు,... స్నేహితులతో కలిసి తిరిగిన జ్ఞాపకాలు! నేను పరిచయస్తులకోసం, స్నేహితుల కోసం వెదికాను ... చిన్నప్పటి సంతోషాల్నీ, సరదాల్నీ, బాధల్నీ ఒకసారి





# మా ఊరు పోవద్దు...!

## శ్రీసుభా

అందరితో పంచుకోవాలన్పించింది. నాకు తెలుసు వెర్రితనం అని! కానీ-నిక్షేపాలు దాచివుంచిన పెట్టె చాలా సంవత్సరాల తర్వాత తెరిచిచూస్తే కల్గే ఆనందమే నాకు మా ఊరునిచూస్తే పుట్టుకొచ్చింది.. "నువ్వు సుబ్బారావువి కదూ! పెద్దవాడి

వయ్యావ్" అంటూ పలకరించాడు, ముఖ్యప్రాణరావుగారు. ముఖ్యప్రాణరావు గారింటో మేం చాలా సంవత్సరాలు అద్దె కున్నాం...బ్యాంక్ ఎంప్లాయీ!! ఆయనకు ఆ రోజుల్లో మా ఊళ్ళో రెండిళ్ళూ, ఊరి చివర్న పొలం ఉండేవి...దాంతో ఆయనకు తనకు కళ్ళు నామమాత్రంగా వున్నాయనీ, వాటితో మనుష్యుల్ని పెద్దగా పట్టించుకో నవసరం లేదనే దురూహలో పడుతూవుండేవాడు. ఒకటో తారీఖు సాయంకాలానికి ఆయనకు ఆనవాయితీగా నూటరెండు డిగ్రీల జ్వరం వచ్చేది ... నెత్తిన 'వుడుకులోన్' పట్టీ వేసుకుని మూలుగు ప్రారంభించేవాడు. ఆ జ్వరం - ఆయన ఇళ్ళల్లో అద్దెకున్న శాల్తీలు వెంటనే కిరాయి యిస్తేనే తగ్గేది. లేకపోతే సంధి ప్రేలాపనలోకి పరుగులంకించుకునేది.

అలాంటిది ఆవేళ నేను వెళ్ళేసరికి ముఖ్యప్రాణరావు వాలుకుర్చీలో కూలిపోయే పిరమిడ్‌లా కూర్చుని కన్పించాడు... ముందు స్టూల్ మీద మందుసీసాలు-మాత్రలూ వున్నాయి ... నన్ను చూసి కళ్ళు చిట్లించి, జ్ఞాపకాల్ని వృద్ధాప్యపు అనుభవాలనుంచి వెలికిరాబట్టే ప్రయత్నంలో కొంత యాతనపడ్డాడు...నేను - ఆయన భార్యాపిల్లలగురించి అడిగాను. ఇరవై ఏళ్ళల్లో జరిగిన కథని ఆయన నీరసంగా టూకీగా చెప్పాడు. ఆయన ఇల్లూ, ఇంటి పరిస్థితీ, మన దేశ చరిత్రకు మారు రూపంలో వుందని ఒక్కమాటలో చెప్పి ముగింపు వాక్యంగా 'ఎవరికి దక్కింది వాళ్ళు పట్టుకుపోయి' ముఖ్యప్రాణరావుని అస్థిపంజరంగా చేసి వెళ్ళారంటే చాలు!

ఆయన సౌంజ్ఞలద్వారా ఎక్కడ వుంటున్నదీ ఏ ఉద్యోగం చేస్తున్నదీ అడిగి నా సహాయంతో కుర్చీలోంచి లేచి, లోపలికి నడిచి చీకటిగదిలో బావురుపిల్లిలా వున్న పాత ట్రంకుపెట్టె తెరిచి. ఆ తర్వాత మూకీచిత్రంలో ముసలి పాత్రధారిలా మాటలుమాని బెంబేలు అయిపోయాడు. ఇంతలో వీధిలోంచి ముఖ్యప్రాణరావు చిన్న కొడుకూ, నా సహాధ్యాయి అయిన రాఘవ లోపలికి వచ్చాడు... 'ఇందులో వుండాలి కాగితం' అంటూ ముఖ్యప్రాణరావు అనుమానంగా కొడుకువైపు చూశాడు.

"ఏం కాగితం—నీతో ఏదో గొడవ..."

"అది కాదురా సుబ్బారావు నాన్నగారు" ముఖ్యప్రాణరావు ఇంకా ఏదో చెప్పబోతుంటే "రా, సుబ్బారావు! మా నాన్నకేం పనిలేదు...ఏదో పాత పురాణం తవ్వడం తప్పించి" అంటూ నా భుజం మీద చెయ్యివేసి నన్ను వీధిలోకి లాక్కెళ్ళాడు...


♦ ♦ ♦

చిన్ననాటి స్నేహితుడు జానకిరామయ్య కలిశాడు. వాడు 'లా' చదివి మా ఊళ్ళోనే ప్రాక్టీసు చేస్తున్నాడు. నేను వెళ్ళేటప్పటికి అప్పుడే కోర్టునుంచి వచ్చాడేమో కోటు విప్పిపారేసి రివాల్వింగ్ కుర్చీలో కూర్చున్నాడు. అప్పటికే ఇద్దరు ముగ్గురు క్లయింట్స్ కాచుకుని వున్నారు. నన్ను చూసి వాళ్ళని తరిమేసి 'డబ్బున్న క్లయింట్‌ని చూసి ప్లీడరుచేసే మందహాసం ఒకటి నామీద విసిరాడు. ఇద్దరం సంవత్సరాలు వెనక్కి వెళ్ళి జీవిత పునర్వాలోకనం చేసుకున్నాం.



ఎక్కడో దూరంగా వున్న స్నేహితుల గురించీ, మాతో కలిసి చదివిన ఆడపిల్లల గురించీ మాటలు దొర్లాయి.. ఏ విమల ఎవర్ని చేసుకుందో, ఆ చేసుకునే ముందు ఎందుకు ఎలాంటి రభసచేసిందో సుశీల యం.డీ చేసి వైజాగ్‌లో భర్తతో కలిసి క్లినిక్ పెట్టి ఎలా సంపాదిస్తుందో అలా....అలా.. నేనువచ్చినపనిచెప్పాను అదీ రాఘవ గురించి! ఇక్కడ రాఘవ గురించీ, అతని గుణగణాల గురించీ కొంత చెప్పవల్సిన అవసరం ఉందేమో! రాఘవకి డబ్బు కాపీనం ఎక్కువ. తల్లిదండ్రుల్ని అతను చిన్నతనం నుంచీ ఊటబావులుగానే ఊహించుకుంటూ పెరిగాడు...తనో బొక్కెన..అంతే!! తండ్రి ఖర్చుకు డబ్బులు ఇవ్వకపోతే రాఘవ అలిగి ఊళ్ళుపట్టుకు పారిపోయాడు... అతని వెనకే ముఖ్య ప్రాణ రావు పరిగెత్తేవాడు. ఇదో తంతుగా ఆనవాయితీగా జరిగేది.. ప్రస్తుతం రాఘవ ఓ ఘనకార్యం చేశాడు. ఆ ఘనకార్యానికి కొంత లంకె వుంది.... పదేళ్ళనాడు మా నాన్నగారు ముఖ్య ప్రాణరావు గారి దగ్గర పెద్దక్క పెళ్ళికి నాల్గువేలు ప్రోనోటు వ్రాసి తెచ్చారు. అది అసలు తీరక, ఒకవేళ అసలు తీరినా వడ్డీలతో ముడి

WIN PRIZES WORTH Rs.40 000



| | | |
|---|---|---|
| 11 | 16 | 9 |
| 10 | 12 | 14 |
| 15 | 8 | 13 |

(మాదిరి మొత్తం : 36)

మొదటి బహుమతి; వెస్పా స్కూటర్ కలర్ టి.వి, టు ఇన్‌వన్ కన్సొలేషన్ బహుమతులు; లేటెస్ట్ ఇంపోర్టెడ్ జపాన్‌మోడల్ సోనీరికార్డర్ 150/- లకే- పరస్పర లాభ పథకంపై (చైన్ స్కీమ్)

| | | |
|---|---|---|
| | | 8 |
| | 11 | |
| 14 | | |

9 ఖాళీగళ్ళు పోస్టుకార్డుపై మాదిరిలోపలె గియ్యండి- 7నుంచీ 15 వరకు అంకెలని వుపయోగిస్తూ ఎటువైపునుంచీ కూడినా మొత్తం 33రావాలి- ఒక అంకెని ఒకసారే వుపయోగించాలి. 15 రోజులలోగా ఎంట్రీలుచేరాలి మొదటి పది ఎంట్రీలకి రిస్ట్ వాచీలు ఇవ్వబడతాయి.

SANJAY TRADERS (33-JH)
Post Box No. 1437, Delhi-110 006.

పడి అసలుకు అందకుండా ఎదగడం, మధ్యమధ్య నేను ఆఫీసులో నానారకాల అప్పులూ చేసి దాంట్లో కొంత భాగం అప్పుకు విలియా వేయడం జరిగింది అయితే నేను దూరంగావుండడంమూలంగా నా తీర్చివేతలు నోటుమీద జమ పడలేదు. నేను స్నేహితులద్వారా, యం ఓల ద్వారా డబ్బు పంపి సగంబాకీ తీర్చిన మాట నిజం.. నా అప్పుల చరిత్ర యిలా సాగుతున్న సమయంలోనే ముఖ్యప్రాణరావుగారు కొడుకులకు ఆస్తి పంపకాలు చేయడం అనే ఘట్టం ఒకటి ప్రాప్తించింది. ఆ ఆస్తిపంపకాల కురుక్షేత్ర రణరంగం ముందు సంధిసీనులో - ముఖ్యప్రాణరావు గారి పాత్ర దృతరాష్ట్రుడిగారికి నకలుగానే మిగిలింది. ఆయనగారు పేచీకోరు రాఘవతో నెగ్గలేక మా నాన్న ఆయనకు వ్రాసి యిచ్చిన నోటు రాఘవ పేర బదలాయించారు. రాఘవతో నేను తీర్చిన బాకీగురించి చెప్పారట కూడా!! కానీ రాఘవ ఓ శుభసమయంలో ఆ నోటును తాజేయడం జరిగింది. అంతటితో ఊరుకోకుండా రాఘవ తనలాయర్ ద్వారా నాకు నోటీసు యిప్పించాడు. ఆ నోటే ముక్కుకి తాడేసి నన్ను మా ఊరు రప్పించింది. ఈ విషరాలన్నీ విని జానకిరామయ్య ఆ కేసులో మతలబు లేవీలేవనీ, నా బుద్ధిమాంధ్యం మీదా, నా అజాగ్రత్త మీదా విరుచుకు పడి కోర్టులో నాకు పచ్చి మంచినీళ్లు పుట్టవని ఖండించి చెప్పాడు.

నేను దిక్కులు చూశాను. ఆఖరిగా జానకిరామయ్య వేడివేడి కాఫీ తాగుతూ రాఘవ ఇచ్చిన నోటీసు మరోసారి చదివి "సుబ్బారావు ఈ లాయర్ ఎవరోతెలుసా మన సరోజరా....మనక్లాస్‌మేట్...మీ వీధిలో మీ పక్కింట్లో వుండేది..." అంటూ ఏదేదో చెప్పసాగాడు.

నేను ఆశ్చర్యంగా వాడివైపు చూశాను.. జానకిరామయ్య మళ్ళీ 'ఏమీ అనుకోకు.. సరోజంటే ఆ రోజుల్లో నీకు ఇష్టం వుండేది కదూ...మరి అలాంటిది ఆమెని ఎందుకు పెళ్ళి చేసుకోలేదు" అంటూ కథని మలుపుతిప్ప బోయాడు!

"ఇదేం గొడవ...మీ లాయర్లు ఎవరికో. ఒకరికి తంపిలు పెట్టి, ముళ్ళువేస్తేనేగాని నిద్రపోరులా వుంది..."

కాసేపు జానకిరామయ్య నా మాటల్ని ఖండిస్తే, నేను వాడి అనుమానాల్ని నివృత్తి చేయబోయాను. వాడు నన్ను నమ్మలేదు. మర్నాడు మళ్ళీ కలుస్తానని బయటకు వచ్చాను... అప్పటికే బాగా చీకటి పడింది...వైశాఖ మాసపు గాలి ఎంతో ఆప్యాయంగా తెలిసిన స్నేహితుడిలా ఒళ్లంతా నిమురుతోన్నట్టుగా వుంది. నాకు తెలియకుండానే రెండు మూడు సందులు తిరిగాను. అవును...అవును.. మనసు ఉద్రేక పడింది-జ్ఞాపకాలాతో! ఆ వీధిలో దీపాలు తక్కువ...కళ్ళు వెదుకుతున్నాయి అప్రయత్నంగా ... ఇల్లు దొరికింది...

"అమ్మో! ఎంత కాలానికి రాక ... మీరేనా?" అన్నమాటలు విన్పించాయి.

ఆ మాటలు ఎవరివో నాకుతెలుసు. మాటలకు ముందూ వెనకా మల్లెచెండులుగుచ్చి సూటిగా ఒదలటంలో నేర్పరివి...ఒక్క చిన్నమాటతో ఒళ్ళంతా తూట్లుచేసి, ఆ వెంటనే చిన్నచిరునవ్వుతో ఆ గాయాల్ని మాయం చేయగల దిట్టవి ఆ ముత్యాల మాటలు...

"ఎవరు? రజనీ నువ్వేనా?"

"ఇటూ, ఈ గదిలోకి" రజని నవ్వుతోంది...వెన్నెల్ని సవాల్‌చేసే నవ్వు.. చందమామని ఎగతాళిచేసే మెరుపు.

"రమ్మంటావా లేక బేరం..."

"బావుంది...ఏమిటీ వాదన వీధిలో నిలబడి..."


గుమ్మందాటుతూ అన్నాను. "కాళ్ళు కడుక్కొని అవి ఆరేలోపునే మనసు మార్చుకోగలదానివి..."

"రాక రాకవచ్చారు. అదీ ఏళ్ళతర్వాత.. మరీ అంతకఠినాత్ముాలను కానులెండి.."

లోపలికి వెళ్ళాను. ఇల్లు కొంతమారింది. పాత చేవడికర్ర పందిరిమంచం చోటులో డబుల్‌కాట్ వుంది. ఓ ట్యూబ్‌లైట్, ట్రాన్సిస్టర్, ప్రొద్దున్న వుంచిన నలిగిన పూలు-ఫ్లవర్‌వాజ్‌తో, గోడలకు హిందీ తెలుగు సినీతారల బ్లో అప్ చిత్రాలు... ఆ మార్పు చూడగానే నాకు నవ్వు ఆగలేదు. జ్ఞాపకాలు శరీరంలో చోటు చాలక ఆవేశంగానూ, ఆనందంగానూ మార్పు చెందే వాస్తవంలో వేగంగా రకరకాల అనుభవాల కదలికలతో మిళితం అయ్యే సందర్భం అది...దానికి తుదీ మొదలూ అంటూ వుండవు. సంఘటనలు చక్రాల్లా తిరుగుతాయి. శరీరంలో చక్షని కుదుపు తెస్తాయి.

"మీరు చాలా మారారు..."

"నువ్వేమో గాని, నీగది మాత్రం జవ్వనిలా మిసమిసలాడుతోంది..."

"ఎంత చెట్టుకి అంతగాలి..."

"మాటలుకూడా ముదర పాకాన పడ్డాయి..."

రజని నవ్వేసింది. నాపక్కనే కూర్చుంది... నాకిష్టమైన పూతరేకులు పెట్టింది. ఉల్లిపాయపకోడీలు తెప్పించింది. సువాసనలు వెదజల్లే గంపత్తులు వెలిగించింది... పావుగంటలో పక్కపాపిడి తీసి తలదువ్వి, తెల్లటి చీరకట్టి ఆకాశం మీద నుంచి దిగివచ్చిన అప్సరసాంగనలా మారింది. ఆతర్వాత కబుర్లలో నను ఊరుకు ఎందుకొచ్చిందీ అడిగింది..వివరాలు తెలుసుకుంది... నేనుమొదట చెప్పలేదు "శివజాగరణ చేయిద్దామనా, కబుర్లలో పడేస్తున్నావ్" అన్నాను.

ఆ తర్వాత కబుర్లలో రజని తనని రాఘవ రెండేళ్ళు వుంచుకున్నట్టూ, తరాంత నుంచీ మామూలుగా బతుకు వెళ్ళదీస్తున్నట్టూ చెప్పింది.

"ఇప్పటికీ అడపా తడపా వస్తుంటాడు కానీ నేనే గుమ్మం ఎక్కనివ్వడం లేదు"

"ఏం..."

"మనిషి బుద్ధి మంచిది కాదు..."

"అంటే..."

రజని మాట్లాడలేదు. ఆ తర్వాత "నా మాటలు నమ్ముతారా" అంటూ చిన్నగా అని.. రాఘవ ఓ రోజు తనమెడలో బంగారపు గొలుసు తెంపుకు పోవడం, అల్లరిచేయడం చెప్పింది.. ఆ కబుర్ల మధ్యే రాఘవ నాకుచేసిన ఉపకారం గురించి నేను చెప్పాను..

"ఆయనగారు ఎంతకైనా తగును.."

కబుర్లకు అంతటితో ఫుల్‌స్టాప్ పెట్టడం జరిగింది....! తెలతెలవారుతు దేదీప్యలిగిన మల్లెచెండులా పక్కనపడుకున్న రజన్ని పదిసార్లు లేపితే లేచి వేడి వేడి కాఫీ యిచ్చింది.

కాఫీతాగి "వెళ్ళొస్తాను ..."అన్నాను.

రజని ఏదో ఆలోచిస్తోంది..

"నిన్నే, ఏమిటా పరాకు..."

"తెల్లవారగట్ల రాఘవగారు మనిషి చేత కబురుచేశాడు. వట్లో బాగోలేదని చెప్పాను. ఈ రాత్రికిగానీ దిగుతాడేమో' అంటూ "మీరు మళ్ళీ కన్పిస్తారు కదూ" అంది.

"ఎందుకో..."

"ఈ వేళ మీకోసం వచ్చారు!. రేపు నా కోసం రమ్మంటున్నానుకోండి..."

"నిజం.."

"సత్యం.."

"మంచి దయితే"

"మరుపహాశము తెలుసా..." నవ్వు నా వెనకే వస్తోంది, రజని బదులుగా!

○ ○ ○

రాఘవ యిచ్చిన రిజిస్టర్ నోటీసు విషయంలో జానకి రామయ్య నాకు చెప్పిన ఉచిత సలహా ఒక్కటే! ఆ రాఘవతో నేను ఏదో విధంగా రాజీపడాలి.. దానికి కారణం నాజుట్టు ఆతని చేతిలో చిక్కుకొని పోవడం...జానకిరామయ్య సరోజ యింటికి ఫోన్‌చేశాడు, సరోజ అప్పుడు యింట్లోలేదు. సరోజ భర్త రాజారాం మా ఇద్దరికీ ఆ సాయంత్రం ఎపాయింట్‌మెంట్ యిచ్చాడు.

సాయంకాలం నేనూ జానకిరామయ్య రాజారాం ఇంటికి వెళ్ళాం. మేం వెళ్ళేసరికి రాజారాం ఇలస్ట్రేటెడ్ వీక్లీ చూస్తున్నాడు. మమ్మల్ని చూసి విష్ చేశాడు. పరిచయాలు పూర్తిఅయ్యాయి. కాసేపు సంభాషణ అటూ యిటూ తిరిగి సమస్యవైపు మళ్ళింది అప్పుడు రాజారాం "సరోజా" అంటూ బిగ్గరగా పిలిచాడు. సరోజ— హేండ్‌లూమ్ తెల్లటి చీర జరీ బోర్డరున్నది కట్టుకుని, నగిషీలున్న నీల జాకెట్ తొడుక్కొని ఎడంచేత్తో డోర్ కర్టెన్ తప్పించి ఎంతో హుందాగా నడిచి హాల్లోకి వచ్చింది....

సరోజని చూసి నేను ఆశ్చర్యపోయాను. మనిషి ఎదిగింపనిపించింది. ఆ ఎదగడం అనే పదం ఆమె అవయవ సౌష్ఠవానికే కాదు-మాటకీ, చూపుకీ, కంటికదలికకూ కూడా వర్తిస్తుంది! మళ్ళీ పరిచయాలు జరిగాయి.

'మీరు నాకు తెలుసు' అనేభావం నా చూపులో ఎక్కడ వ్యక్తీకరణ అవుతుందోనని నేను ఒక విధమైన గిల్టీకాన్షస్‌తో సతమతమవ్వాల్సి వచ్చింది.

సరోజ-జానకిరామయ్య చెప్పే కేసు సారాంశం వింటూనే ఒకటికిరెండుసార్లు నా వైపు చూడాలనే ప్రయత్నాన్ని, నా మాటలను క్రాస్ చెయ్యాలనే వుత్సాహాన్ని ఎందుకో, కావాలని ఆపుకుంటోందని నాకు అన్పించింది. అది నా భ్రమే కావచ్చు!! సరోజ రాఘవగురించి కబురు చేశానని అతగాడు యిహనో, యిప్పుడో రావచ్చునని చెప్పింది. గంట గడిచింది., నలుగురం కలిసి కాఫీలుతాగాం.రాజారాం లీగల్ ప్రొఫెషన్‌లో తాము ఎదురుకుంటూన్న యిబ్బందుల్నీ, క్లయింట్స్ పెట్టే గొడవల్నీ చెప్పుకొచ్చాడు.. ఏ సెషన్ జడ్జి ఏ విధంగా ఏ తీర్పులో పప్పులో కాలేసిందీ వివరణ చేయసాగాడు. చీకటి


రు. 50,000 బహుమతులు గెలవండి ఎంట్రీ ఫీ లేదు!

| | | |
|---|---|---|
| 15 | 20 | 19 |
| 22 | 18 | 14 |
| 17 | 16 | 21 |

( మాదిరి మొత్తం : 54 )

మొదటి బహుమతి: స్కూటర్, కలర్ టి. వి. ఫ్రిజ్.

రెండవ బహుమతి: 101 జపాన్ మోడల్ సూపర్‌సౌండ్ తోషిబా టేప్ రికార్డర్ రూ. 150/- పరస్పర లాభ పథకంపై ( చైన్‌లింక్ ) ఇది అమ్మకపు అభివృద్ధి పథకం. ఈ ప్రకటన వుద్దేశం సభ్యుల సంఖ్య పెంచడమే.

పై విధంగా గీసిన ఖాళీ గళ్లలో 16 నుంచి 24 వరకు అంకెలని వుపయోగిస్తూ ఏ మూల నుంచీ, ఎటువేపు కూడినా మొత్తం 60 రావాలి. మొదట వచ్చిన ఎంట్రీకి వులన్‌సూట్ ఇవ్వబడుతుంది. 15 రోజులలోగా ఎంట్రీలు చేరాలి.

VIJAY TRADERS (JH-60) Post Box No. 1150, Delhi-110006.

పడింది. రాఘవ రాలేదు.రాజీపరిష్కారం మర్నాటికి వాయిదాపడింది..ఆమర్నాడు కలుద్దామని అనుకున్నాం- విడిపోయే ముందు గుడ్‌నైట్‌లు చెప్పుకున్నాం— ఒకరికొకరం! నేను సరోజకు బదులు గోడకు గుడ్‌నైట్ చెబితే సరోజ వీధి తలుపుకు చెప్పింది—గుడ్‌నైట్....

నేను బసచేసే లాడ్జికి వెళ్ళకుండా బజారులో తిరిగాను. రజని ఆహ్వానం గుర్తొచ్చింది. అంతే! నా కాళ్ళు నన్ను రజని యింటివైపు మళ్ళించుకుపోయాయి.

నేను వెళ్ళేసరికి రజని వంటింట్లో వుంది.

"ఇంట్లో వున్నట్టేనా...."

"ఆ-వంటచేస్తున్నా...."

"ఏమన్నా స్పెషలా...."

"మీరు ఎలాగూ వస్తారని తెలుసుకొబట్టి చేపల పులుసు చేస్తున్నాను...."వెక్కిరింతగా అంది.

"నాకు అవంటే యిష్టం...."

"ఈ అలవాటు కొత్తది.. నేనుఎరగన్ది."

"ఎవరో మహానుభావులు పుణ్యం కట్టుకున్నారు."

"నాలాంటి వాళ్ళేనా...."

రజని ఆ తర్వాత నీళ్ళ గదిలోకి వెళ్ళి స్నానం చేసి తెల్లటి వాయిల్ చీర కట్టుకుని తెల్ల జాకెట్ వేసుకుని, తల్లోమల్లెలు తురుముకుని జాకెట్ చేతులమీదాగుండెల మీదా కాస్తంత మనోరంజితం పులుపుకుని నా చొక్కాకి కొంత పట్టించింది.

"రాత్రికి మేళంగానీ వుందా..." అన్నా నవ్వుతూ.

వళ్లు సరిగ్గాతుడుచుకోని మూలంగా జాకెట్ చేతుల దగ్గర అతుక్కుపోయినట్లుగా వుంది... సబ్బు తడిలో జుట్టు సిమ్మెంట్ చేసినట్లు నుదిటిమీద నల్లగీతల్లా పరుచుకుంది...పమిట లెఖ్ఖగా వేసుకోకుండా ముద్దలాపరుచుకునిగుండెల మీదుగా ప్రయాణంచేసి భుజాలమీదుగా అలిగి వెడుతోన్నట్టుగా వుంది. మొత్తం చీరకుచ్చెళ్లు ఒకతొడమీదకు వచ్చేటట్లు దోపుకున్న మూలంగా చీర తెరచాటున పొట్టసగం కన్పిస్తోంది. యవ్వనం రజని శరీరాన్ని దాటి వెళ్ళబోయేముందు తుది మెరుగులు దిద్దినట్టు గుమ్మంముందు రంగవల్లులు అల్లినట్టుగా అన్పించింది...

"ఈ రాత్రికి...." అంది కర్రకుర్చీలో కూర్చుని! అలా కూర్చోడంతోయిబ్బంది పడి కాళ్ళు రెండుకుర్చీలమీదకిలాక్కుని మొకాళ్ళమీద గడ్డం ఆనించుకుంది.

"పగలులేదా...."

రజని నవ్వింది. "బహుశా మా దొరగారు రావచ్చు..అదిసరే....మీ దగ్గర పోకెట్ నైఫ్‌లాంటిది ఉందా...లేకపోతే చాపాటి కర్ర మా ఇంట్లో ఉంది.... కర్రసాము తెలుసా..."


"కర్రలూ కత్తులూ అంటున్నావ్ అసలు కథ ఏమిటి....ఈ రాత్రికే నిన్ను ఎత్తుకుపోతానని ఎవడైనాఆకాశరామన్నఉత్తరం గానీ రాశాడా..."

"ఇది..."అంటూ రజని చీర అంచున బొడ్డులో దాచిన ఓ కాగితం తీసి నా చేతిలో పెట్టింది.

"సినిమా తారల్లా నీకింకా ప్రేమలేఖలు వస్తున్నాయా...."

"వేళాకోళాలు ఆపండి బాబూ....నవ్వలేక కడుపులో పోట్లువస్తున్నాయ్..." అంది నవ్వుని ఆపుకుంటూ...

"నువ్వు అలాకూర్చుని నవ్వుతూంటే




మధుకలశం తృళ్లినట్టుగా వుంటుంది."

అంటూకాగితం విప్పాను. ఆశ్చర్యం!! కాదు రజనిమీద- అనుమానం.... అనుమానం ఒకటే కాదు అందుకుతోడు భయం! బొమ్మలా కూర్చున్న రజనిని చూస్తే నాకు నోటిమాటరాలేదు-అప్పుడు, నేను మా ఊరు వెళ్ళినపని చాలా తేలిగ్గా ఏ గొడవలతో ముడిపడకుండా అతి సునాయాసంగా పరిష్కారం అవుతుందనుకున్నాను. కానీ ఆ పనికి అడ్డంకులు ఎదురయ్యాయి. గగుర్పాటుతోడయ్యింది. ఉత్కంఠ కూడా పెరిగింది! కథకి ఒళ్ళు గగుర్పాటు చెందే ఉత్కంఠ జమచేసింది రజని!! అందుకే తత్ తాలూకూ, అనుభూతితో ఒకసారి, కాదు- ఆఖరిసారి, రాజారాం ఇంటికి వెళ్ళాలని పించింది. ఆ తర్వాత మా ఊరు నుంచి చిత్తగించడం నేను చేయవల్సిన ఆఖరిపని...నేను వెళ్ళే సరికి రాజారాం ఇంట్లో లేడు... ఆ విషయం సరోజ డ్రాయింగ్ రూమ్ లోకి వస్తూ చెప్పింది... అందుకే "వెడతాను" అనేశాను.

"ఇంతకీ కేసు విషయం ఏం తేల్చారు" అంది సరోజ.

సరోజ అలా అడగడం నాకు ఆశ్చర్యం! ఆ ఆశ్చర్యాన్ని దాచిపెట్టి అన్నాను...

"అది తేల్చివల్సింది మీక్లయింట్ రాఘవ ఎందుకంటే అతగాడు నన్ను ముంచాలని చూస్తున్నాడు కదా ... ఈ విషయం మీకూ అర్థమయ్యిందనుకుంటాను..."

"నాకర్థమవడం సంగతి వదిలేయండి... మీ యిద్దరిలో ఎవరు నిజం చెబుతున్నారన్న దాని బట్టి రాజీ ఆధారపడి వుంటుంది... కాకపోతే కేసు మీ మీ సాక్ష్యాధారాల బట్టి నడుస్తుంది..."

"ఇంతకీ రాఘవ మీతో ఏం చెప్పలేదా"

"చెప్పాడు..."

"ఏమనీ..."

"ఆయనగారు న్యాయంగా మీరు డబ్బు యివ్వాలి అంటున్నాడు. మీరు వాపసు చేశానంటున్న డబ్బు ఏ కారణాన్న ముఖ్యప్రాణరావు గారికి పంపిందీ తనకు తెలియ

దంటున్నాడు ఆ తండ్రి కూడా కొడుక్కి యీ విషయాలేం చెప్పలేదుట..."

నాకు నవ్వొచ్చింది... "అంటే అతని అంతిమ నిర్ణయం కోర్టుకి నన్ను లాగా లనే... అంతేగా..."

"నాకు ఎడ్వాన్స్ కూడా యిచ్చాడు"

"సరే మీ యిష్టం.... రాఘవతో కూడా చెప్పండి, వాడిష్టం అని..."

సరోజ కాసేపు ఆగి "మీరెందుకింత ఎడమెండ్‌గా వుంటున్నారు?" అంటూ సూటిగా ప్రశ్నించింది.

"న్యాయం నావైపు వుంది కాబట్టి..."

సరోజ చాలా తేలిగ్గా నవ్వేసిం -సవాల్‌గా... "మరి...నోటు. అదే మీరు వ్రాసిచ్చిన నోటు మా దగ్గర వుందని మీకు తెలియాలే..."

"మీ దగ్గర అంటే మీ క్లయింట్ దగ్గరా. లేక మీ దగ్గరా..."

"నా దగ్గరే వుంది..."

నేను సరోజవైపు చూశాను. ఒకనాడు సరోజ నా క్లాస్‌మేట్ ... పక్కింటి అమ్మాయి... మేం ఇద్దరం కలిసి చదివాం. ఎదిగాం... ఆ ఎదగడంతో ఆమె నాకన్నా ఎక్కువగా ఎదిగిందనే సంగతి నేను చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను. కొందరిది మూగ ప్రేమ అయితే మరి కొందరిని గుడ్డిప్రేమ అవుతుంది సరోజ నన్ను ప్రేమిస్తోందన్న సంగతి తెల్సుకోలేని నేను గుడ్డివాణ్ణే! తెలిసేటప్పటికే చాలా ఆలస్యం అయ్యింది... సరోజని నేనేనాడూ ప్రేమించనూలేదు...ద్వేషించనూలేదు. ఆమె నా భార్యగా మారి మా ఇంటికి వస్తే మంచి భర్తగా నేనామెను సుఖపెట్టి వుండేవాణ్ణి... కానీ అలా జరగలేదు. కొందరి ప్రేమలు చరిత్రలు సృష్టిస్తే మరి కొందరి ప్రేమలు కాగితం చివరన నలుపు చుక్కల్ని కూడా గుర్తుగా మిగుల్చుకోలేమేమో!!

సరోజ పెళ్ళి జరిగి ఆమె అత్తవారింటికి వెళ్ళిన నెల తర్వాత వాళ్ళింట్లో జరిగిన గొడవ తెలిసి నేను ఆశ్చర్యపోయాను... నా గురించి మా పక్కింటి అమ్మాయి ప్రాణాలు తీసుకునేటంత దూరం వెళ్ళిందని తెలిసి ఆశ్చర్యపోయాను బాధపడ్డాను, ఆ తరువాతే నాలో ఓ వింత 'ఎగో' కూడా పుట్టింది... అయితే ఆగర్వాన్ని మర్చి ఆలోచిస్తే సరోజ మీద వెర్రి అభిమానం, ఆమె మూగ ప్రేమ మీద ఆక రకమైన వాత్సల్యం నాలో మొగ్గలు తొడిగాయి. అప్పుడప్పుడు సరోజ నా జ్ఞాపకాల్లోకి రావడమే ఆ వాత్సల్యానికి తార్కాణం అనుకుంటాను. నా వస్తువనేది ఒకటి-ఎక్కడో వందలమైళ్ళ దూరంలో వుందనిపించేది. అలాంటిది-మళ్ళీ తిరిగి ఆలోచనల అడుగున పడ్డ ఆనాటి అభిమానం లేత కిరణంగా మారి నాలో అలజడి రేపటం మొదలయ్యింది ... అలానే సరోజవైపు చూశాను అంతదగ్గరగా యిదివరకెన్నడూ సరోజని నేను చూడలా! సరోజ అంద గత్తే కాదు, అప్సరస! ఆ భావం మూలంగానే సరోజ మాటలు, ఆ మాటల్లోని అబద్ధాలను, ఆ అబద్ధాల ప్రకటనే పొంచి చూస్తున్న కఠినత్వాన్ని నేను లెక్క చేయలేదు...

"మీ క్లయింట్ మీద మీకు చాలా ఇంటరెస్ట్ వుంది లావుంది... అఫ్‌కోర్స్... క్లయింట్ల యోగక్షేమాలు లాయర్ వృత్తికి పట్టకొమ్మల్లాంటివి " సరోజేం మాట్లాడలేదు.

"మీకు నా మీద చాలా కోపం వుంటే వుండాలి, ఏ విధంగా చూసినా..."

"నాకెందుకు కోపం, భలేవారే నే... నేను రాఘుగురించి మాట్లాడుతూ వుంటే మీరేమిటి..." సరోజ కంఠం రకరకాల ధ్వనులు చేస్తోంది.. ఆ ధ్వనులు జలతరంగిణులు కావు.. ఉజ్వల తరంగాలు మాత్రమే!!


"నేను కూడా మీ క్లయింట్‌నీ,మిమ్మల్నీ దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నా! మరో మాట...లాయర్ అనే మనిషి తన క్లయింట్ తాలూకు లొసుగులు కూడా పూర్తిగా తెలుసుకున్న తర్వాతే అతగాణ్ణి గట్టెక్కించచ్చు.... దాని మీదే లాయర్‌గారి ప్రతిభా, విజయపరంపర ఆధారపడి వుంటాయి."


మీరు నాకు ఎడ్వైజ్ చేస్తున్నారా?"

"హెల్ప్ చేద్దామనుకుంటున్నాను ...."

అన్నాను. అని వూరుకున్నాను. సరోజ నావైపు ఆశ్చర్యంగా చూసింది...

"సరోజా పదేళ్ళనాడు నీకు నేను ఏం యివ్వలేదో ఆ తర్వాత తెల్సుకున్నాను. అయితే దానికి బదులుగా గానీ, ప్రాయశ్చిత్తంగా గానీ ఈ పనిచేయటంలేదు.. మనవాళ్ళన్నవాళ్ళు వాళ్ళుగా ముందుకు వచ్చి మనకో చిన్న సహాయం చేస్తే



ఒళ్ళు పులకరిస్తుంది! దానికి మించి మన వాళ్ళున్న వాళ్ళకి వాళ్ళకి తెలియకుండా మనం ఓ చిన్నకానుక ఇవ్వగల్గితే ఆ థ్రిల్ మరీ బావుంటుంది!! అందుకే...." అంటూ సరోజకో లెక్చెర్ యివ్వాలను కున్నాను. కానీ పెద్దపెద్ద మాటలూ, వాదోపవాదాలకూ బాగా అలవాటు పడ్డ లాయర్లకు ఆ మాటల్లో సొబగూ సొగసూ గుర్తించే నైజం హరించుకు పోయివుంటుంది. అది ఆవృత్తుల్లో వీక్‌నెస్!! సడెన్‌గా వచ్చిన ఫోన్‌కాల్ కోసం సరోజ దూరంగా వెళ్లింది. కార్య సూరుడిలా నేను చేయవల్సిన పని పూర్తి చేసి నాలోనేనే నవ్వుకుంటూ వీధిలోకి అడుగులువేశాను.

○ ○ ○

నేను హైదరాబాద్ తిరిగివచ్చాను. వచ్చి చాలా రోజులయిందికూడా!, ప్రతిరోజూ లాయర్ సరోజనుంచి అందవల్సినఆఖరి కోర్టునోటీసు గురించి ఎదురు చూస్తూనే వున్నాను.. అదేనాకు అర్థంకాలేదు ..... మరోనెల గడిచింది.....నాలోచిన్న అనుమానం మొదలయ్యింది. అదేమిటంటే రజనిలా సరోజకూడా తన ప్రొఫెషన్ మాత్రమే ప్రేమించే గుణం ఒక్కటే లేదని!! లేకపోతే సరోజ తన వృత్తి ధర్మంగా నాకు నోటీసు యిచ్చి కోర్టుకు లాగి రాఘవ బాకీపనూలు చేసి వుండవచ్చు .ఎందుకంటే నాకుగా నేను రాఘవ తాలూకు నోటుని సరోజ యింట్లోటేబిల్ మీద వదిలిపెట్టివచ్చాను. అది నామీద అభిమానంతో రజని రాఘవదగ్గర దొంగిలించి నా చేతిలో పెట్టింది .... ఆ పైన అందికూడా...." దీనితో గట్టునపడింది స్వామీ, సపాదనలో ఎలాగూ వెనక వేయడంలేదంటున్నారు. పైగా మాలాంటి వాళ్ళ మూలంగా డబ్బునష్టపోయారన్న అపవాదయినా దీంతోకొంతతగ్గుతుంది." రజని యిచ్చిన ఆ నోటు నేను సరాసరి సరోజచేతిలో పెట్టలేదు. చేతికి యిచ్చి వుంటే సరోజ ఏమని వుండేదో?? మళ్ళీ మా ఊరు వెళ్ళడం జరిగి సరోజని కలుసుకోవడం జరిగితే, ఆమె ఏమనేదీ తెలుస్తుంది... ఆమె "ఇలా అంటుంది" "అలా అంటుంది" అంటూ రకరకాల వాఖ్యల్ని నాలో నేను ఊహించుకుంటున్నాను, నేను పరాకుగా ఉండడం చూసి "ఏమిటి బాబూ, మీ ఊరు వెళ్ళి వచ్చినప్పటి నుంచీ చూస్తున్నాను. ఒకటే పరాకుగా వుంటున్నారు..." అంది విసుగ్గా అరుణ....

"ఈ పరాకు పోవాలంటే మళ్ళీ ఓ సారి మాఊరు పోయిరావాలి...."


"చాలు, చాలు వద్దులెండి...."

అరుణతో నేను మా ఊరు వెడతానని భేటీ పడలేదు. వాదన చేయలేదు. ఎందుకంటే...ఏంలేదు....అందుకే....!!

♦ ♦ ♦



రావ్ ఫైల్ చూస్తున్నాడేగాని అందులోని విషయం ఏమాత్రం బుర్రకి ఎక్కడం లేదు.



# రైల్వే జంక్షన్

మనసంతా గందరగోళంగాఉంది, ఆలోచనలు క్రిక్కిరిసి పోయినయ్. గతఅయిదేళ్ళుగా నిద్రపోయిన శరీరం, దాని తాలూకు కోరికలు హఠాత్తుగా ఆరోజు ఉదయం చందకళను చూసేసరికి నిద్ర మేల్కొన్నాయ్.

ఆ క్షణంనుంచే అశాంతి మొదలయింది.

నూతన సీరియల్! నూతన సీరియల్!! నూతన సీరియల్!!!